GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 80 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 23-11-2024 | పేజీలు : 3

## రెండోరోజూ నష్టాల్లో అదానీ స్టాక్స్

**టి మీడియా, నవంబరు 22,ముంబయి :** దలాల్‌స్ట్రీట్‌లో అదానీ బాండ్స్, స్టాక్స్ శుక్రవారం కూడా నష్టాలను చవిచూశాయి. అమెరికాలోనూ సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ లంచాలు ఇవ్వజూపారనే అభియోగాలు దలాల్‌స్ట్రీట్‌ను కుదిపేస్తున్న సంగతి తెలిసిందే. కేసులో ప్రధానంగా ఉన్న అదానీ గ్రీన్ ఎనర్జీ 8.6 శాతం నష్టాలను చవిచూడగా, అదానీ ఎనర్జీ 5.6 శాతం పడిపోయింది. అదానీ గ్రీన్ ఎనర్జీ శుక్రవారం ప్రారంభట్రేడ్‌లో 8శాతం క్షీణించి, మార్కెట్ విలువలో మొత్తం 7 బిలియన్ డాలర్లను కోల్పోయింది. మొత్తం స్టాక్‌లు వాటి ఉమ్మడి మార్కెట్ విలువలో 33 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అదానీ పోర్ట్స్, 2027లో గడువు ముగిసే ప్రత్యేక రుణాలు డాలర్‌పై 91.5సి వద్ద ముగిశాయి. రోజులో ఒకశాతం కంటే ఎక్కువ తగ్గాయి. దీర్ఘకాలిక రుణాలు రెండు రోజుల్లో సుమారు 5సి పడిపోయాయి. 80సి వద్ద ట్రేడవుతున్నాయి.

# రేవంత్ సర్కార్ ఘనత

## తొలి ఏడాదిలో అర లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ

### ప్రజాపాలనే ధ్యేయంగా ముందుకు

**టి మీడియా, నవంబరు 22,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజాపాలనే ధ్యేయంగా మునుముందుకు సాగుతుంది. తొలి ఏడాదే రాష్ట్ర యువత జీవితాల్లో కీలక మలుపుకు శ్రీకారం చుట్టింది.హైదరాబాద్, నవంబర్ 22: ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందా అంటే అవుననే అంటుంది తెలంగాణ ప్రభుత్వం. తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించామంటుంది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసింది తెలంగాణ సర్కార్. దేశంలో ఏ రాష్ట్రంలోలేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీలేక విసిగివేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్‌లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వంలో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్‌లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులందరికీ నియామక పత్రాలను అందించింది.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్‌ను సైతం ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర ప్రక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని

అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7,857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే%% కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10,006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది.పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. షెడ్యూలు ప్రకారమే నవంబర్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్‌ల ద్వారా ఈ ఏడాదిలో 3,393 ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఇరిగేషన్ విభాగంలో 687 మంది ఏఈఈలకు, రవాణా శాఖ పరిధిలో 96 మంది ఏఎంవీఐలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందించారు.గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన గ్రూప్ 4 తుది ఫలితాలను టీజీపీఎస్సీ వెల్లడించింది. మొత్తం 8,143 మంది ఎంపికైన అభ్యర్థులకు ప్రజా ప్రభుత్వం తొలి విజయోత్సవాల సందర్భంగా నియామక పత్రాలు అందించనుంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ పోస్టుల నియామకాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం అధిగమించింది. ఎంపికైన 16,067 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించింది. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు అధ్వర్యంలో 7094 మంది స్టాఫ్ నర్స్‌ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. వీరిలో 6,956 మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చింది. ఇటీవలే 1,284 ల్యాబ్ టెక్నిషియన్, 2,050 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టులు, 633 ఫార్మసిస్ట్ (గ్రేడ్ 2) పోస్టుల భర్తీ నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. మొత్తం 5,378 పోస్టుల నియామకాలు వివిధ దశల్లో పూర్తి కావల్సి ఉంది.

## సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనది

- రాష్ట్రపతిద్రౌపది ముర్ము

**టి మీడియా, నవంబర్ 22,హైదరాబాద్ బ్యూరో :** దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. హైదరాబాద్ లోని శిల్పరామంలో ఇవాళ లోక్‌మంథన్ కార్యక్రమాన్ని ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. 2018 రాంచీలో జరిగిన లోకమంథన్ లో ప్రత్యక్షంగా పాల్గొన్నానని తెలిపారు .ఆ తర్వాత ఇవాళ మరోసారి లోకమంథన్ లో పాల్గొనే అవకాశం కలిగిందన్నారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని తేడా లేకుండా మనమంతా భారతవాసులం అనే విషయాన్ని మరవొద్దన్నారు.లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు.భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన

మిగతా 3లో..

## హైద్రబాద్ లో గ్రీన్ ఫార్మ కంపెనీలు

### సీఎం రేవంత్ సమక్షంలో వప్పందం

- పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల

**టి మీడియా,నవంబర్ 22,హైద్రాబాద్ బ్యూరో :** కాలుష్య రహిత యూనిట్ల ఏర్పాటుకు ప్రముఖ ఫార్మా దిగ్గజకంపెనీలు హైదరాబాద్‌లోభారీపెట్టుబడులకు ముందుకు వచ్చాయి. తమకార్యకలాపాల విస్తరణతో పాటు గ్రీన్ ఫార్మా కంపెనీలను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాలుకు దుర్కుకున్నాయి. సచివాలయంలో వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గా, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సంప్రదింపులు అనంతరం ఎంవోయూలపై ప్రతినిధులు, అధికారులు సంతకాలు చేశారు.ఎంఎస్ఎన్ గ్రూప్, లారస్ ల్యాబ్స్, గ్లాండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్, అరబిందో ఫార్మా, హెటిరో ల్యాబ్స్ కంపెనీలతో ఎంవోయూలు జరిగాయి.ఈ ఆరు కంపెనీలు దాదాపు రూ.5,260 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ కంపెనీల విస్తరణ కార్యకలాపాల వల్ల ఫార్మా రంగంలో 12,490 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటికే గుర్తించిన ఫార్మా సిటీలో వీటికి అవసరమైన యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం స్థలాలు కేటాయించనుంది.

**ఎంవోయూల ప్రకారం..**

ఎంఎస్ఎన్ ల్యాబ్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌తో పాటు ఆర్ అండ్ డీ సెంటర్ ఏర్పాటు చేస్తుంది. లారస్ ల్యాబ్స్, అరబిందోలు ఫార్ములేషన్ యూనిట్లు నెలకొల్పుతాయి. గ్లాండ్ ఫార్మా ఆర్ అండ్ డీ సెంటర్, ఇంజెక్టబుల్స్, డ్రగ్ సబ్‌స్టన్స్ మాన్యుఫాక్చర్ యూనిట్లను స్థాపిస్తుంది.

డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఇంజెక్టబుల్స్, బయో సిమిలర్స్ యూనిట్ ఏర్పాటు చేస్తుంది.

హెటిరో గ్రూప్ ఫినిషిడ్ డోస్, ఇంజెక్టబుల్స్ తయారీ పరిశ్రమ నెలకొల్పుతుంది.మరో నాలుగు నెలల్లో ఈ ఫార్మా కంపెనీలు తమ నిర్మాణ పనులు చేపట్టేందుకు వీలుగా స్థలాలను కేటాయించటంతో పాటు, ఫార్మా సిటీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ అవగాహన ఒప్పందాల సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి , పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ గారు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి , పరిశ్రమలు (పెట్టుబడులు) ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి గారు పాల్గొన్నారు.

కంపెనీల తరఫున డాక్టర్ రెడ్డీ ల్యాబ్స్ డైరెక్టర్ సతీష్? రెడ్డి గారు, లారస్ ల్యాబ్స్ ఈడీ వివి రవికుమార్ గారు, గ్లాండ్ ఫార్మా సీఈవో శ్రీనివాస్ గారు, ఎంఎస్ఎన్ ల్యాబ్స్ సీఎండీ ఎంఎస్ఎన్? రెడ్డి గారు, అరబిందో డైరెక్టర్ మదన్?మోహన్? రెడ్డి గారు, హెటిరో గ్రూప్ ఎండీ బి.వంశీకృష్ణ గారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు
- గ్రామాల్లో విస్తృతంగా పర్యటన
- పాల్గొన్న మాజీ లు,ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధు

**టి మీడియా నవంబర్ 22,ఖమ్మం /చింతకాని :** మార్కెట్ లో పత్తి మిర్చి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్..వారి వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు వెంకటవీరయ్య , కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఆర్ జె సి కృష్ణలు పాల్గొన్నారు. అనంతరంమధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.మొదట ప్రొద్దుటూరు గ్రామంలో హరీష్ రావు గారికి పూలతో ఘన స్వాగతం పలికారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వ పక్షాన అండగా ఉంటాం అని బీఆర్ఎస్ బృందం తెలిపింది.అనంతరం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య గారి కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు కాంగ్రెస్ వారి పాలనలో ఏం కోల్పోయారని అడుగుతున్నాడని, డిప్యూటీ సీఎం భట్టి బాండు పేపర్ రాసిచ్చి ఖమ్మం వాసులను మోసం చేశాడన్నారు. కేసీఆర్ పాలనే బాగుందని ప్రజలు ఏడాదిలోపునే అనుకుంటున్నారని, మళ్లీ వచ్చేది తమప్రభుత్వమేనన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

- 10 మంది నక్సలైట్లు మృతి

**టి మీడియా, నవంబరు 22,సుక్మా :** చత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది నక్సలైట్లు మరణించారు. శుక్రవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలు, నక్సలైట్ల మధ్య ఎన్‌కౌంటర్ జరిగినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. భెజ్జీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో భద్రతా సిబ్బంది నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపడుతుండగా కాల్పులు ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. పది మంది మరణించారని అన్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి వుందని అన్నారు.ఘటనా స్థలం నుండి ఇప్పటివరకు పది మంది వరకు నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఐఎన్ఎస్ఎఎస్ రైఫిల్, ఎకె-47, సెల్ఫ్‌లోడింగ్ రైఫిల్ (ఎస్-ఎల్ఆర్) సహా ఆయుధాల నిల్వను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా రిజర్వ్‌గార్డ్ (డిఆర్‌జి), సెంట్రల్ రిజర్వ్‌పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని అన్నారు.ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, సుక్మా సహా ఏడు జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఈ ఏడాది ఇప్పటివరకు 207 నక్సలైట్లు మరణించినట్లు పోలీసులు ప్రకటించారు.

## గత ప్రభుత్వ అవినీతితో రూ.50వేల కోట్ల బకాయిలు

- సివిల్ సప్లై శాఖలో కొనసాగుతున్న కష్టాలు
- ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయి
- హామీలు అమలు చేస్తున్నాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**టి మీడియా, నవంబర్ 22,నల్గొండ :** గత ప్రభుత్వ అసమర్థత, అవినీతి వల్ల రూ.50వేల కోట్లు సివిల్ సప్లై శాఖ బకాయి పడిందన్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగానే కొనసాగుతుందని తెలిపారు. నల్లగొండ జిల్లా కొత్తపల్లి మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే చెల్లింపులు జరగడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను మంత్రులు ప్రశంసించారు. అనంతరం జిల్లా కేంద్రంలో దిశ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి, నల్లగొండ, యాదాద్రి ఎంపీలు, ఎంఎల్ఎలు, అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ%% అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా పని చెయ్యాలన్నారు. సన్నాల సాగుపై గత ప్రభుత్వానికి నిర్దిష్ట లక్ష్యం లేదని తెలిపారు. అన్నిరంగాల్లో గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగ్గా పనిచేస్తుందన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామన్నారు. అధికారం కోల్పోయి కొంతమంది.. అధికారం కోసం రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అన్ని అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటుందని తెలిపారు.

## కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్

- డిసెంబర్ 7తో ప్రభుత్వంకి ఏడాది
- 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**టి మీడియా, నవంబరు 22,హైదరాబాద్ బ్యూరో** :ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుండటంతో దానికంటే ముందే ముహూర్తం ఫిక్స్ కానుంది. ఆ తర్వాతా అసెంబ్లీ సమావేశాలు డిసెంబర్ 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు, కుల గణన సర్వే, మరియు ఆర్ ఓ ఆర్ చట్టంపై చర్చ జరగనుంది. ప్రభుత్వం ఇప్పటికే అనేక కీలక అంశాలను ఈ సమావేశాల్లో ముందుకు తీసుకురావడానికి సిద్ధమవుతోంది.డిసెంబర్ 7తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన పదవీకాలంలో ఏడాది పూర్తి చేయనుంది. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల అనంతరం ఈ ప్రక్రియ వేగం పుంజుకోనుందని తెలుస్తోంది.

3లో..

# కొంప ముంచిన ఎలక్ట్రిక్ బైక్..

● ఛార్జింగ్ పెట్టిన కాసేపటికే..

**టి మీడియా, నవంబరు 22,మంచిర్యాలబ్యూరో:**

తెలంగాణలో ఈ మద్య ఎక్కడ చూసినా ఎలక్ట్రిక్ బైకుల అగ్ని ప్రమాద వార్తలే వినిపిస్తున్నాయి. ఏకంగా ఒక్కో చోట ఎలక్ట్రిక్ బైక్ లు బాంబుల్లా పేలుతుంటే మరికొన్ని ప్రాంతాల్లో చార్జ్ చేసే సమయంలో ఓవర్ హీట్ అయి అగ్ని ప్రమాదానికి గురవుతున్నాయి. భారీగా ఎగిసి పడే మంటలతో సమీపంలో ఉండే విలువైన వస్తువులను ఇంటి సామాగ్రిని కాల్చి బూడిద చేస్తున్నాయి. ఫలితంగా యజమానులు తీవ్ర ఆస్తి నష్టం భారీన పడక తప్పడం లేదు. తాజాగా, జగిత్యాల జిల్లాలో ఎలక్ట్రిక్ బైక్ అగ్ని ప్రమాదానికి గురై ఇల్లంతా మంటలు వ్యాపించి భారీ ఆస్తి నష్టం వాటిల్లగా.. ఆ ఘటన మరువక ముందే మంచిర్యాల జిల్లాలోను ఈ బైక్ ఓ యజమానిని నిండా ముంచేసింది. రాత్రి చార్జింగ్ పెట్టి పడుకున్న ఆ యజమానికి తెల్లవారి లేచి వూసే సరికి తీరని ఆస్తినష్టాన్ని మిగిల్చింది. ఈ ఎలక్ట్రిక్ బైక్ షార్ట్ సర్క్యూట్ తో ఏకంగా నాలుగు బైక్ లు కాలిబూడిదయ్యాయి.. ఈ ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చింతపండు వాడలో చోటు చేసుకుంది. చింత పండు వాడలో కిరాణ షాపు నిర్వహిస్తున్న తిరుపతి అనే వ్యక్తి నాగరాజు అనే వ్యక్తి ఇంట్లో అద్దెకుంటున్నాడు. ఎప్పటిలాగే యజమాని బైక్ లతో పాటు ఇంటి ముందు ఎలక్ట్రిక్ బైక్ ను పార్క్ చేసి ఎప్పటిలాగే రాత్రి చార్జింగ్ పెట్టి నిద్రపోయాడు. అంతే రాత్రి పదిన్నర ప్రాంతంలో ఒక్కసారి బైక్ షార్ట్ సర్క్యూట్ కు గురై భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. గ్రౌండ్ ఫ్లోర్ లో అద్దెకుంటున్న వ్యక్తులకు అసలు ఏం జరుగుతుందో తెలిసే లోపే మంటలు విస్తరించాయి. ఈ బైక్ పక్కనే పార్క్ చేసిన రెండు స్కూటీ లు, ఒక యమహా బైక్ కు మంటలు అంటుకుని కాలిబూడిదయ్యాయి. ఈ ఘటనతో నాగరాజు నివాసంలో అద్దెకుంటున్న వాహనదారులు లబోదిబోమన్నారు. యజమాని నాగరాజుతో పాటు రామ్మోహన్ అనే మరో వ్యక్తి బైక్ కూడా ఈ ఘటనలో కాలిబూడిదైంది. మొత్తం నాలుగు వాహనాలు అగ్నికి ఆహుతవ్వడంతో నాలుగు లక్షలకు పైగానే ఆస్తి నష్టం సంభవించినట్టు ఇంటి యజమాని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశాడు. ఒక్క ఎలక్ట్రిక్ బైక్ మిగిల్చిన నష్టంతో నాలుగు కుటుంబాలు ఆర్థిక నష్టాన్ని మోయాల్సి వచ్చిందని ఆవేదనకు గురయ్యారు బాధితులు.. వరుస ప్రమాదాలతో ఈ బైక్ అంటేనే వణికిపోయే పరిస్థితి తలెత్తిందంటున్నారు వాహనదారులు..రోజురోజుకి పెట్రోల్ ధరలు పెరిగిపోతుండటం.. ఇంధన ధరలు చుక్కలను తాకుతుండటంతో.. విలవిలలాడిపోతున్నామని పెట్రోల్ బండిని బయటకు తీయాలంటేనే భయపడుతున్నామని.. ఇలాంటి పరిస్థితుల్లో పెట్రోల్ బాధ లేని ప్రత్యామ్నాయ వాహనాలపై దృష్టి పెట్టి ఈ బైక్ లు కొనుగోలు చేస్తే.. అవి కాస్త ఇలా కొంపలు ముంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు బాధితులు. కరెంటుతో ఛార్జ్ చేసుకోవడం, తక్కువ ఖర్చుతో అవసరం తీరడంతో జనం ఈ బైక్ వైపు మొగ్గు చూపుతున్నాం వరుసగా చోటు చేసుకుంటున్న ఎలక్ట్రిక్ వాహన ప్రమాదాలతో షాక్ కు గురవుతున్నారు. తాజా ఘటనలతో ఎలక్ట్రిక్ బైక్ కొనడం అంటే, బాంబుని తెచ్చుకుని ఇంట్లో పెట్టుకున్నట్టే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# భోజనం కలుషితం కాకుండా ముందస్తు

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

ప్రతి సంక్షేమ హాస్టళ్లు, కే.జి.బి.వి.లు, మోడల్ స్కూళ్లలో విద్యార్థులకు భోజనం కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, విద్యా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఆశ్రమ పాఠశాలలు, కే.జి.బి.వి లు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనంలో కలుషిత ఆహారం తిని పిల్లలు అస్వస్థతకు గురయ్యారు అనే వార్తలు వస్తున్నాయని, వనపర్తి జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిని నివారించేందుకు కొన్ని నిర్దిష్ట ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి వసతి గృహంలో, విద్యాలయాల్లో స్టాక్ రిసిప్ట్ రిజిస్టరు, రోజు వారీగా స్టాక్ ఇచ్చే రిజిస్టర్లు ఖచ్చితంగా పెట్టాలని ఆదేశించారు. అన్నిచోట్లా ఒక ఫుడ్ సూపర్వైజర్ ను, విద్యార్థులతో మెస్ కమిటీని ఏర్పాటు చేసి ఆహార పదార్థాల బాధ్యతలు అప్పగించాలని సూచించారు. స్టాక్ వచ్చినప్పుడు ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సంతకాలు చేయాలని సూచించారు. ఆహార పదార్థాల నాణ్యత వినోగం గడువు ఉందా లేదా చూసుకోవాలని సూచించారు. నీటి కలుషితం కాకుండా చూసుకోవాలని, వండే తప్పుడు ఆహార పదార్థాలను తాగు నీటితో కడిగి తాగు నీటితోనే వంట చేయాలని సూచించారు. వంట గది, ఆహార పదార్థాల స్టోర్ రూమ్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని సూచించారు. వంట అయిన తర్వాత ముందుగా ఫుడ్ సూపర్వైజర్ తిని బాగుంటేనే పిల్లలకు పెట్టాలని ఏమైనా తేడాలు ఉంటే తిరిగి వంట చేయించాలని ఆదేశించారు. వంట చేసే వారు శుభ్రంగా సబ్బుతో చేతులు కడుక్కొని వంట ప్రారంభించాలని అదేవిధంగా పిల్లలు తినే ముందు వారి చేతులు, ప్లేటు శుభ్రంగా కడుక్కునే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. చేతులు, ప్లేట్ కడుక్కునే చోట సరిపడ సబ్బులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎక్కడైనా కలుషిత ఆహారం లేదా శుభ్రత లేదు అని తెలిస్తే సంబంధిత ఫుడ్ సూపర్వైజర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. మధ్యాహ్న భోజనం వంట చేసే పని మనుషులకు వైడల్ రక్త పరీక్షలు చేయించాలని ఆదేశించారు. సంక్షేమ శాఖల అధికారులు , ప్రత్యేక అధికారులు తమ తమ పరిధిలోని కే.జి.బి.వి లు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, మోడల్స్కూల్సందర్శించి ఏమైనాసమస్యలు ఉంటె వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారులు, మండల విద్యా అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు, ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

వెల్టురులోని జ్యోతిభాపూలే రెసిడెన్షియల్ పాఠశాల, కొత్తకోట మండలం అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు.

## ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్లు అరువేలకు పెంచాలి

● కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

కొత్త పెన్షన్లు లేక అర్హులకు రాక గోస పడుతున్న వారి సమస్యలను పరిష్కరించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించాలి. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన వికలాంగ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. పెన్షన్ల పెంపు, సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట శనివారం నుంచి విహెచ్పిఎస్ రిలే నిరసన నిరహార దీక్షలు వనపర్తి జిల్లాలో ప్రారంభం. గోపీనాథ్ వి హెచ్ పి ఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు. వికలాంగుల ఆత్మబంధువు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేయూత పెన్షన్ల పెంపు, దివ్యాంగుల సమస్యల పరిష్కారం, కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట రిలే నిరసన నిరాహార దీక్షలను చేపడతాం. ఈ దీక్షలకు వనపర్తి జిల్లా అన్ని మండలాల పరిధిలోని విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్క వికలాంగు పాల్గొని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను కట్టుబడి పెన్షన్ పెంచాలని, పెండింగ్లో ఉన్న 36 రకాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, వృద్దులు, వితంతువులు, వికలాంగుల, హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో కొమ్ము చెన్నకేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు , నాగ శేషు , కుషి కుమార్,గంధం కృష్ణ ,గంధం లక్ష్మయ్య, శ్రీనివాసులు, నాగరాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

## కో కో శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా ,నవంబర్ 22 ,మక్తల్:**

మక్తల్ మండలంలోని కర్ని గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ 43వ జూనియర్ జాతీయ ఖో ఖో శిక్షణ శిబిరం లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు విచ్చేసిన మక్తల్ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వారి నిత్య జీవితంలో జరిగిన క్రీడా విషయాలను విద్యార్థులకు వివరించారు. అందరు మంచిగా క్రీడల్లో రాణించాలని అన్నారు. ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఖో ఖో పోటీలలో మొదటి స్థానంలో రావడానికి కష్టపడి రాణించాలని అన్నారు. అనంతరం కొచ్ లను శాలువాతో సత్కరించారు. అనంతరం పాఠశాలకు కావాల్సిన మూత్రశాలలను త్వరలోనే బాగు చేయిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టీ మీడియా,నవంబర్ 22,విపనగండ్ల :**

వీపనగండ్ల మండలం లోని రంగవరం గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యంలో సన్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం బిచ్చన్న, ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు సన్న వడ్లను ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం ఈ కేంద్రానికి తీసుకు వచ్చినచో ప్రభుత్వం క్వింటల్ కు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందనీ తెలియజేశారు. అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి నరేష్, మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్, సీసీ వీరయ్య, గ్రామ మహిళా సంగం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు వినేందర్ రెడ్డి, మీనిగ స్వామి, నర్సింహా రెడ్డి, మీనిగ శేఖర్, హర్షవర్ధన్ రెడ్డి, బుక్ కీపర్ రమేష్ పాల్గొన్నారు.

## గంగపుత్రులు సమస్యలు పరిష్కరించాలి

● సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాండ్ల నరేందర్

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

మహబూబ్నగర్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన బీసీ కమిషనర్ నిరంజన్ ఆధ్వర్యంలో బీసీల స్థితిగతుల గురించి మ బిసి – ఏ 1 గంగపుత్రుల (బెస్త) గురించి మన యొక్క డిమాండ్లను ప్రసుత పరిస్థితులను వివరించి వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మహబూబ్నగర్ గంగపుత్రులు మన వనపర్తి జిల్లా మత్స్యశాఖ ఉపాధ్యక్షులు గాండ్ల నరేందర్, జిల్లా గంగపుత్ర సంఘ అధ్యక్షులు సిఏచ్ గోపాల్ , ఖిలా ఘనపూర్ మత్స్యశాఖ సంఘ అధ్యక్షులు బిసి నారాయణ, ఉపాధ్యక్షులు గాండ్ల ఆంజనేయులు, సంఘం బోయుడు వెంకటయ్య, తదితర గంగ పుత్రులందరూ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో జరిమానా విధింపు

**టీ మీడియా, నవంబర్ 22 ,ఆత్మకూరు:**

మద్యం సేవించి వాహనం నడిపిన ముగ్గురు వాహనదారులు చిన్నపాగ రవి, సింగంపేట గ్రామంచిన్న, ఉంద్యాల గ్రామంవెంకటన్న, పిన్నంచర్ల గ్రామం, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు బుక్ చేయగా ఈరోజు వారిని వనపర్తి మొదటి తరగతి మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా వారిలో ప్రతి ఒక్కరికి 1000 రూపాయల చొప్పున 3000 రూపాయలు జరిమాన విధించడం జరిగింది. అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ఉన్న ఆత్మకూరు గ్రామానికి చెందిన ఇద్దరు దాసు, పవన్ లపై కేసులు నమోదు చేయగా వారిని ఈరోజు వనపర్తి మొదటి తరగతి మెజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరుచగా వారిలో ప్రతి ఒక్కరికి 200 రూపాయలు చొప్పున 400 రూపాయల జరిమానా వీదించడం జరిగింది. ఈ సందర్భంగా వాహనదారులకు, ప్రజలకు ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపినట్లు అయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ పబ్లిక్ న్యూసెన్స్ చేసిన వ్యక్తులపై చట్టారీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ శివకుమార్, ఎస్సై నరేందర్ హెచ్చరించడు.

## డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ విధులు

**టీ మీడియా,నవంబర్ 22,రామగుండం క్రైమ్:**

మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబులకు పెద్దపల్లి న్యాయమూర్తి మంజుల తీర్పు నిచ్చారు. శుక్రవారం పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి పట్టుబడ్డ మొత్తం 17 మందిని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు స్థానిక కోర్టులో హాజరు పరిచారు. వారిని విచారించిన న్యాయమూర్తి ఎన్.మంజుల 17 మందికి 20,400 వేల రూపాయల జరిమానా విధించారు. అయితే అత్యధికంగా మద్యం సేవించి వాహనం నడిపిన సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికి చెందిన అవూల రమేష్ రూ.1000 రూపాయల జరిమానా తో పాటు సామాజిక సేవలో భాగంగా రెండు రోజులపాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పునిచ్చారు. శని,ఆదివారాల్లో రమేష్ ట్రాఫిక్ విధుల్లో ఉపయోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

# రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలి

● జిల్లాఅధ్యక్షులు విజయ్

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

ఖిల్లా ఘనపురం నవంబర్ 22 మహబూబ్ నగర్ స్థానిక కలెక్టర్ అద్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతుల వారి స్థానిక సంస్థల ఎన్నికల బహిరంగా విచారణ సమావేశానికి వనపర్తి జిల్లా రజక సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ పాల్గొని త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బి,సి,లకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ,అందులో రజకులకు కూడా తగిన రాజకీయ అవకాశాలు ఇవ్వాలని బి,సి, కమిషన్ కమిటీకి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని, స్థానిక సంస్థల బి,సి రిజర్వేషన్ ఏ,బి,సి,డి వర్గీకరణ చేసి అన్ని కులాల వారికి రాజకీయ అవకాశాలు కల్పించాలని, జిల్లాలో రజక వృత్తిదారులు అనేక మంది వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పటికె పలు జిల్లా ల నుండి ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని హైదరాబాదు లాంటి నగరాలలో జీవనోపాధి కొనసాగిస్తున్నారు. రజకులు వృత్తిరీత్యా పనులకు వెళుతున్న సందర్భంలో రజకులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారు. రజకుల బిడ్డలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఫుట్ పాతులపై డబ్బాలు పాకాలను అక్రమంగా జి,హెచ్, ఎం,సి, అధికారులు కూల్చివేస్తున్నారు అని జీవో నెంబర్ 102 ప్రకారం వారికి డబ్బాలు కానీ ,గ్రామ స్థాహి మండల స్థాయి ,మున్సిపాలిటీ లలో ప్రభుత్వ కాంప్లెక్స్ లలో రజకుల షాప్ లో ఇవ్వాలని,దానికి పర్మనెంట్ సొల్యూషన్ చట్ట ప్రకారం చెయ్యాలని అన్నారు. రజకులకు అపార్ట్మెంట్ ల్లో పని చేస్తున్న సందర్భంగా దొంగతనాలు, నిందలు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అని రజకులు ఉదయం ఐదున్నర గంటల నుండి సాయంత్రం వరకి దాదాపుగా 10 నుండి 12 గంటలు పనిచేయడం జరుగుతుంది. బి,సి,ఏ లో రజకులకు ప్రత్యేక రిజర్వేషన్ ఏర్పాటు చేసి, ఏ,బి,సి,డి, వర్గీకరణ చెయాలి. హైడ్రా పేరుతో ధోబి గాట్లను కూల్చరాదు మూసి పరివారక ప్రాంతాలను ప్రభుత్వమే వ్యవహరించి రజకులకు ఇతర ప్రాంతాల్లో ప్రత్యామ్నాయంగా దోబిగాట్ కట్టి వారి ఒక ప్రాంతాలలో నూతన మాడ్రన్ దోబి ఘాట్లను నిర్మాణం చేయాలి అనిఈ కార్యక్రమంలో బి,సి,కమిషన్ చెర్మన్ నిరంజన్ ,జయప్రకాష్ బాల లక్ష్మి ,సురేందర్, రజక సంగం జిల్లా కన్వీనర్ సింగరపు కొండయ్య ,గౌరవ సలహా దారులు లక్ష్మయ్య కొత్తకోట ,పెబ్బేరు నరసింహ, ఉప్పరిపల్లి రాములు, తదితరులు

## వరి క్వింటాలుకు 500/- బోనస్ చెల్లించాలి

**టీ మీడియా, నవంబర్ 22, మక్తల్:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి ?500/- రూపాయలు బోనస్ చెల్లించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఎఐపికెయస్) జిల్లా అధ్యక్షులు భగవంతు డిమాండ్ చేశారు. శుక్రవారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఎఐపికెయస్) ఆధ్వర్యంలో మక్తల్ లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో 63.53 కోట్ల లో వరి సాగు చేస్తున్నారన్నారు. వరి పండించిన రైతులకు పంట పెట్టుబడి కింద 30వేలు ఖర్చు అవుతుంది అన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారము క్వింటాలుకు వరి ?5000/- నిర్ణయించి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించినట్లు వరికి బోనస్ కింద ?500/- రూపాయలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యస్ కిరణ్ , ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు భగవంతు ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి , జిల్లా నాయకులు వెంకటేష్ ,పంచదేవ్ పహాడ్ రాజు , పిడి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల మధ్య మద్యం షాపు పెట్టొద్దు

● కృష్ణలంకలో సిపిఎం ధర్నా

**టి మీడియా, నవంబరు 22,కృష్ణలంక (విజయవాడ) :**

విజయవాడ కృష్ణలంక ప్రాంతంలోని సత్యంగారి హోటల్ రోడ్డులో నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపును తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ %%% శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకు సిపిఐ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, ఆ ప్రాంత మాజీ కార్పోరేటర్ దోనేపూడి కాశీనాథ్ పాల్గొని మాట్లాడుతూ %%% గతంలో ఎన్నడూ లేని విధంగా నివాస ప్రాంతాల మధ్యలో మద్యం షాపు పెట్టడం ఎక్కడో గురునానక్ కాలనీలో పెట్టిన షాపుకు అక్కడ అభ్యంతరాలు తెలిపితే ఇక్కడ పెట్టడం సమంజసం కాదని అన్నారు. ఈ ప్రాంతంలో గతంలో మద్యం షాపులు పెట్టేందుకు కొంతమంది ప్రయత్నం చేసినా కమ్యూనిస్టులు, ఆ ప్రాంత ప్రజానీకం కలసి పోరాడి ఎదుర్కొన్నారని మరోసారి గుర్తుచేస్తున్నామన్నారు. ఆ ప్రాంతంలో నిరంతరం ప్రజలు సంచరిస్తూ నిత్యం రద్దీ ప్రాంతం చుట్టూ విద్యాసంస్థలు ఒక పక్క, హైవే ట్రాఫిక్ మరోపక్క ఉంటూ ఉదయం, సాయంత్రం పోలీసులు ప్రత్యేకంగా కంట్రోల్ చేస్తున్నటువంటి పరిస్థితి ఉన్న ప్రాంతం అని అన్నారు. ఈ షాపు యజమానుల నేపథ్యం వారి తల్లితండ్రులు కమ్యూనిస్టు అభిమానులుగా ఉండి ఇదే మద్యం షాపులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో భాగస్వామ్యులైనవారు, ఇప్పుడు వారి కుటుంబ సభ్యులే వారి ఆశయాలకు తిలోదకాలు ఇచ్చి షాపును మద్యం దుకాణానికి అద్దెకు ఇచ్చినటువంటి పరిస్థితి ఏర్పడిరదని అన్నారు. ఇది సమర్థనీయమైన అంశం కాదని అన్నారు. ఈ షాపును వెంటనే తీయించాల్సిన బాధ్యత ఈ యజమానులపై కూడా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన మద్యం కానీ, ప్రజలకు నాణ్యమైన బియ్యం, నాణ్యమైన కరెంటు, సరుకులు ఇచ్చే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. ప్రజలకు కావాల్సింది మద్యం కాదు ఈ సరుకులు అని చెబుతున్నామన్నారు. మద్యం పాలసీపై గత ప్రభుత్వం పై దుమ్మెత్తిపోసిన ఈ కూటమి ప్రభుత్వం ఒక్క ఎన్టిఆర్ జిల్లాలోని 114 షాపులకు అనుమతులు ఎవరిని ఉద్దరించడానికి ఇచ్చారు ? అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దాని వలన ప్రజలకు జరిగే మేలేంటో చెప్పాలని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రజలలో చర్చ ప్రారంభమైందని, ఇది మీ ప్రభుత్వానికే మంచిది కాదు అని హెచ్చరిస్తున్నామన్నారు. తక్షణమే ఈ లగాసె మద్యం షాపు లైసెన్సును రద్దు చేయాలని, ఇక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎట్టిపరిస్థితుల్లో ఈ ప్రాంతంలో మద్యం షాపు పెట్టనివ్వబోమని, దీన్ని తొలగించేంత వరకు ఈ పోరాటం కొనసాగిస్తామని తదుపరి చర్యలకు ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ %%% గత 100 ఏళ్ళలో ఎంతో చరిత్ర కలిగిన ప్రాంతం కఅష్ణలంక అని, ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు లేని వైన్ షాపును తెరవడం దుర్మార్గమన్నారు. గతంలో మద్యం దుకాణాలు తెరవాలని చూశారని, ఇక్కడి ప్రజల పోరాటంతో తిప్పికొట్టామని గుర్తు చేశారు. ఈ మద్యం షాపును తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. దీనిపై అధికారులను కలిసి మాట్లాడతామన్నారు. తొలగించకపోతే స్థానిక ప్రజలతో కలిసి మద్యం షాపు తీసివేసేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, నగర కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు, నగర నాయకులు కోరాడ రమణ, స్థానిక నాయకులు వాజా శ్రీను, పి.శ్రీరాములు, గోపి, తాండవ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలు అభినందనీయం

● సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

నాలుగు రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం సేవలు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్%ఁ% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి

# ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఆమోదం

- కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, నవంబర్ 22, వనపర్తి బ్యూరో :**

వనపర్తి కీర్తి కిరీటంలో మరో కలికితురాయి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యాపర్తిగా పేరు గాంచిన వనపర్తి కీర్తి కిరీటల్లో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు ఆలోచిస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి కృషికి ఫలితం దక్కింది. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ రెసిడెన్షియల్ హబ్ కు వనపర్తి నిలయంగా మారనుంది. వనపర్తి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తూ శుక్రవారం జీవో జారీ చేసింది. ఈ హబ్ నిర్మాణంతో వనపర్తి నియోజకవర్గంలో ఇంటర్నేషనల్ స్థాయి ఎడ్యుకేషన్ అందించ వచ్చునని అద్భుతమైన అవకాశాలుఉండిఉన్నతవిద్యనుఅభ్యసించలేని విద్యార్థులందరికీ ఈ ఎడ్యుకేషనల్హబ్ద్వారా బంగారు భవిష్యత్తును ఇవ్వబోతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో వనపర్తిలో ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి త్వరలోనే శ్రీకారం చుట్టనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా నవంబర్ 22:ఎండపల్లి**

మండలం లొని కొత్తపేట గ్రామంలొని పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రభుత్వ విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మపురి నియోజకవర్గం ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. ప్రభుత్వం పత్తికి క్వింటాలుకు 7500, రూపాయల మద్దతు ధరను ఇవ్వడం జరుగుతుందని,ధర్మపురి నియోజక వర్గంలో కొత్తపేట గ్రామ మిల్లును ప్రభుత్వం నోటిఫై చేయడం జరిగిందనీ,రైతులు వరి ధాన్యం పంట కాకుండ పత్తి సాగు తదితర పంటలు కూడ పండించాలని పత్తిరైతులను ఆదుకోవడానికి ప్రభుత్వంఅన్నిర కాలచర్యలుతీస ుకుంటుందని, పత్తి రైతులు కూడా పత్తిలోని తేమ శాతాన్ని చూసుకొని కేంద్రానికి తీసుకురావాలని, కొనుగోలు కేంద్రంలొ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీగ్రామసర్పంచ్మొమ్మురాంబాబు,మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి, వెల్గటూర్ మాజీ సర్పంచ్, ఎం ఆర్ ఓ, రవికాంత్,అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటు సమావేశం

**టీ మీడియా, నవంబర్ 22, ఆత్మకూర్ :**

ఆత్మకూరు మండలం మేడిపల్లి గ్రామం లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కోసం ఈరోజు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు మరియు ప్రజల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎస్సై నరేందర్, సీఐ శివకుమార్ సిబ్బందితో కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం మీటింగ్ నిర్వహించడం జరిగింది. సిసి కెమెరా వల్ల ప్రజల భద్రత మెరుగుపడుతుందని దొంగతనాలను అరికట్టడానికి,గుర్తు లేని వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశించిన ఆచూకీ కనుక్కోవడానికి, వాహనాల ప్రమాదాలలో ప్రమాదానికి కారణమైన వాహనాన్నికనిపెట్టుటకు సీసీకెమెరాలు తోడ్పడతాయని ఈసందర్భంగా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఒకసీసీకెమెరా 100మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలువల్ల ప్రజల రక్షణ వ్యక్తిగత ఆసుల రక్షణ ప్రభుత్వ ఆస్తుల రక్షణ ఉంటుందనితెలియజేయడం జరిగింది. ఈసందర్భంగా గ్రామస్తులు తమ గ్రామంలో 10 కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం జరిగింది. త్వరలోనే మేడిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుఉందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇటి కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ శివకుమార్ ఎస్సై నరేందర్ పోలీస్ సిబ్బంది బాలరాజు, సత్యనారాయణ, ఇమామ్, గ్రామస్తులు పాల్గొన్నారు

## కురుమూర్తి స్వామి జాతరకు 22,78,896 ఆదాయం

**టీ మీడియా ,నవంబర్ 22 ,చిన్నచింతకుంట:**

శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపురం గ్రామం శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాల పురస్కరించుకొని రెండో హుండీ లెక్కింపు చేయగా రూపాయలు రూ 22 లక్షల 78 వేల 896 రూపాయలు వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి మదనేశ్వర్ రెడ్డి, ఆలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు భాస్కరాచారి,భారతమ్మ కమలాకర్,శ్రీధర్ రెడ్డి, శేఖర్ గోపాల్, చక్రవర్ధన్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి,బాదం వెంకటేశ్వర్లు,ఎం రాములు కురుమూర్తి వెంకటేశ్వర రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆలయ అర్చకులు వెంకటయ్య సత్యనారాయణ ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్‌కి ఆర్థిక సహాయం

**టీ మీడియా ,నవంబర్ 22,ధర్మారం:**

మండలం ఎర్రగుంట పల్లి గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ స్వామి గత 10నెలల క్రితం కారు యాక్సిడెంట్ అయి కోమాలొకి వెళ్లి ఈ మధ్య కాలంలో కోమా నుండి బయటకు వచ్చాడు. కాగా ఆయన రెండు కాళ్లు రెండు చేతులు పనిచేయడం లేదు ఈ విషయం తెలుసుకున్న కరీంనగర్ టూ వీలర్ మెకానిక్ సంఘం నాయకులు సంఘం తరపున 10,000 స్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మెకానిక్ అధ్యక్షలు టి. శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు ఎద్దు రవి, ప్రదాన కార్యదర్శి ఎ. స్వాత్మారాం సహాయ కార్యదర్శి గూట్ల గోపి, ధర్మారం అధ్యక్షులు సురేష్ గూడ,పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు రవి మరియు కార్యవర్గ సభ్యులు దేవేందర్ పాల్గొన్నారు.

## టేకు చెట్లు నరికిన ఒకరి బైండోవర్

**టీ మీడియా,నవంబర్ 22,జన్నారం:**

అక్రమంగా టేకు చెట్లు నరికిన మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని బాదంపల్లికి చెందిన జాడి రాజంను స్థానిక తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు జన్నారం ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సుష్మారావు శుక్రవారం తెలిపారు. నిందితుడైన రాజం అక్రమంగా టేకు చెట్లను నరుకుతూ, రవాణా చేస్తున్నారనే అభియోగం మేరకు తమ ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు మధుకర్, తన్వీర్ పాషా, ఎస్.శ్రీనివాస్ లు అదుపులోకి తీసుకొని స్థానిక తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎదుట బెండోవర్ చేశారన్నారు. అనంతరం రూ.25వేల పూచికత్తు ను రాజం నుంచి తీసుకొని పంపివేశారని తెలిపారు.

## ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ

### -పార్లమెంట్ సమావేశాలపై దిశానిర్దేశం

**టీ మీడియా,నవంబర్ 22,ఉండవల్లి:**

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ ఎంపీలతో సమావేశమయ్యారు. నవంబర్ 25 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. కాగా, పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సీఎం చంద్రబాబు ఎంపీలతో చర్చించారు. అలాగే రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులపై ఎంపీలతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎంపీల పనితీరుపై సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి మరిన్ని నిధులు వచ్చేలా మరింత దృష్టి సారించాలని సూచించారు. తమ తమ లోక్‌సభ నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో మరింత సమన్వయంగా కలిసి పని చేయాలని ఈ సందర్భంగా ఎంపీలకు సీఎం చంద్రబాబు సూచించారు.

## ఫలితాలకు ముందు ఆసక్తికర పరిణామాలు.

### -గెలిచినవాళ్లనుతరలించే అవకాశం

**టీ మీడియా,నవంబర్ 22,మహారాష్ట్ర :**

లో అధికారానికి ముంబై 'గేట్‌వే'. ముంబైలో గెలిచేవారు మహారాష్ట్రను శాసిస్తున్నాడనడానికి గత కొన్నేళ్ల రాజకీయ చరిత్రే సాక్షి. అందుకే ముంబైలో బీజేపీ, శివసేన మధ్య పోటీ నెలకొంది. ముంబైలో కాంగ్రెస్ బలహీనపడిన వెంటనే ఆ రాష్ట్రంలో అధికారానికి దూరమైంది. దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రేపు రానున్నాయి. ఇక్కడ భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని అధికార మహాయుతి, కాంగ్రెస్ నేతృత్వం లోని విపక్ష మహా వికాస్ అఘాడీ కూటముల మధ్య హోరాహోరీగా పోటీ జరిగినట్లు పలు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఫలితం ఎలా ఉంటుందోననే ఉత్కంఠ నెలకొంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. అయితే తీర్పు వెలువడకముందే రాజకీయ పరిణామాలు ఊపందుకున్నాయి. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు భయపడుతున్నారు. దాని వెనుక కారణం కూడా అదే. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మహా వికాస్ అఘాదీ, మహా యుతి నేతలకు కొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఈ లోగా అధికారాన్ని ఏర్పాటు చేయడంలో విజయం సాధించకపోతే గత ఎన్నికల మాదిరిగానే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉంది. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత 48 గంటలు మాత్రమే ఉండడంతో ప్రతి పార్టీకి ప్రతి సమయం చాలా సవాలుగా మారనుంది. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఎన్నికల తర్వాత, వివిధ సంస్థల సర్వే గణాంకాలు ప్రకటించబడ్డాయి. ఫలితాలకు ఒక రోజు ముందే 'మహా' డ్రామాకు తెర లేస్తోంది. ఈ నేపథ్యంలో రిసార్ట్ రాజకీయాలకు తెర లేచింది. ఎన్నికైన ఎమ్మెల్యేలు చేజారిపోకుండా కాపాడుకునేందుకు మహా వికాస్ అఘాడీ సిద్ధమవుతోంది. ఫలితాల తర్వాత కొత్తగా గెలిచిన తమ కూటమి ఎమ్మెల్యేలందరినీ ఒకే చోట ఉంచాలని నిర్ణయించినట్లు శివసేన నేత సంజయ్ రౌత్ వెల్లడించారు. ఇంకా అవసరమైతే అఘాడి తరపున ఎమ్మెల్యేలుగా గెలిచినవాళ్లను కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్నాటక, తెలంగాణకు తరలించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అటవీశాఖ అధికారులతో మంత్రి కొండా సురేఖ సమీక్ష

- ఎకో టూరిజంను అభివృద్ధి పై సూచనలు

**టీ మీడియా,నవంబర్ 22,హైద్రాబాద్:**

రాష్ట్ర సచివాలయంలోని అటవీ, పర్యావరణ శాఖ అధికారులతో మంత్రి కొండా సురేఖ సుదీర్ఘ సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు టైగర్ రిజర్వ్ ల గవర్నింగ్ బాడీస్ విధివిధానాలను వివరించగా%ొ% ఆయా ప్రాంతాల్లో ఎకో టూరిజంను అభివృద్ధి చేయడంపై పలు సూచనలు చేశారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని నాలుగు గ్రామాలను పునారావ కేంద్రాలకు తరలిస్తున్నట్లుగా అటవీ అధికారులు మంత్రి వివరించారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ లోని మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ప్రభుత్వం పట్ల విశ్వాసాన్ని కల్పిస్తూ.. పునరావాస చర్యలు విజయవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వన్యప్రాణుల దాడుల ఘటనల్లో మరణించిన వారికి ఇచ్చే నష్టపరిహారాన్ని.. రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షలకు పెంచే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి సురేఖ తెలిపారు. 'స్టేట్ లెవల్ కమిటి ఫర్ మిటిగేటింగ్ హ్యూమన్నిమల్ కాంఫ్లిక్ట్'తో పూర్తిస్థాయి చర్చల తర్వాత పరిహారం పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి సురేఖ స్పష్టం చేశాకవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో ప్రత్యేకతను చేకూర్చాయని అభిప్రాయపడ్డారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని మన్ననూర్, మద్దిమడుగు, సోమశిల %-% దోమలపెంట ఎకో టూరిజం సర్క్యూట్లలో.. ప్రస్తుతం పర్యాటక సేవలు అందిస్తున్నట్లు మంత్రి సురేఖకు వివరించారు. సోమశిల, అమరగిరి ఎకో టూరిజం సర్క్యూట్, దోమలపెంట- శ్రీశైలం ఎకో టూరిజం సర్క్యూట్‌లను రాబోయే రోజుల్లో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఇక, పెరుగుతున్న పులుల ఆహార లభ్యతకు అనుగుణంగా.. జింకల సంఖ్యను పెంచే దిశగా అటవీశాఖ చేపడుతున్న చర్యలపై మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు.

## రూ.18 వేలకోట్ల రుణమాఫీ: మంత్రి సీతక్క

**- రూ.210 కోట్ల వ్యయంతో మిషన్ భగీరథ పైపు లైన్**

**-మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**టీ మీడియా,నవంబర్ 22,యాదగిరిగుట్ట:**22 లక్షల మందికి రైతులకు రూ.18 వేలకోట్ల రుణమాఫీ జరిగిందని పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క ) అన్నారు. యాదగిరిగుట్ట శుక్రవారం, కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు ప్రజలకు సురక్షితమైన మంచినీరు అందించడానికి రూ.210 కోట్ల వ్యయంతో 16 కిలోమీటర్ల వరకు పైపు లైన్ నిర్మాణం పనులకు పంచాయతీ రాజ్ అండ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి అనసూయ (సీతక్క )శంకుస్థాపన చేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు అనసూయ (సీతక్క), రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలసి పైలాన్ ఆవిష్కరించారు. పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ మాట్లడుతూ.. ఈ పథకం ద్వారా 526 గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. రూ.25 వేల కోట్లతో ప్రతి మారుమూల గ్రామాలకు డబుల్ రోడ్లు, లింక్ రోడ్లు, సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళ ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం ద్వారా మూడు, నాలుగు వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 26వ తేదీన గ్రామ పంచాయతీ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ పంచాయతీ వారోత్సవాలకు రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు అందడం లేదని మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఈ మంచినీటి కోసం కార్యక్రమా లు చేపట్టడం జరిగిందన్నారు. గాలి తర్వాత మనిషికి కావాల్సింది మంచినీరు అని అన్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం 210 కోట్ల రూపాయలతో మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. 16 కిలోమీటర్ల దూరం వరకు పైప్ లైన్ ను ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. 18 కోట్ల వ్యయంతో వడ పర్తి నుండి చీకటి మామిడి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. కొలనుపాక బ్రిడ్జి రోడ్డు, యాదాపూర్ తండా నుండి జలాల్ పూర్ రోడ్డు లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మూసి శుద్ధికరణ చేసి గోదావరి నీళ్లను తీసుకొని బస్వాపూర్, గంధమల్ల 1.5 టీఎంసీల నీళ్లు నింపి, లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో 90 చెరువులను నింపడం జరిగిందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. 11 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు మాట్లడుతూ ఆలేరు , భువనగిరి సెగ్మంట్ లో మంచినీటి సమస్య ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మూసీ పాద యాత్ర చేసి మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉందన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో డిప్యూటీ సీఎంని కలవడం జరిగిందని, మంత్రి సీతక్క బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది తెలిపారు. సైదాపురం గ్రామస్తులకు నష్టపరిహారం కింద 30 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలేరు నియోజవర్గంలో కొన్ని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గములో నీరు విషతుల్యం అయినందున స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మంచినీరు రావడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మంచినీరు ఫిల్టర్లు లేకుండా నీరు తాగడం జరుగుతుందని తెలిపారు. మూసి పునర్జీవనం వలన స్వచ్ఛమైన మంచినీరు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంధర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ ఉపాధ్యక్షులు బండి అశోక్, మదర్ డైరీ డైరెక్టర్ కల్లేపల్లి శ్రీశైలం ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అదానీపై కేసు

### -బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

**టీ మీడియా,నవంబర్ 22,హైద్రాబాద్:** అమెరికాలో అదానీపై అవినీతి కేసు నమోదు కావడం దేశ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. ఇదే అంశంపై కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసింది బీఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ హైకమాండ్‌కు తెలియకుండానే అదానీతో ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు కేటీఆర్. ప్రతీ రోజు అదానీని విమర్శిస్తున్న రాహుల్ గాంధీ.. తెలంగాణలో ఒప్పందాలపై ఎందుకు మాట్లాడటం లేదన్నారు. ఢిల్లీలో ఒక నీతి, గల్లీలో ఒకనీతి అన్నట్లు కాంగ్రెస్ తీరుందని విమర్శించారు కేటీఆర్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అదానీకి రెడ్ కార్పెట్ వేసి.. 12 వేల 400 కోట్ల ఒప్పందాలు చేసుకుందని కేటీఆర్ వివరించారు. హైకమాండ్‌కు తెలిసే ఇదంతా జరిగిందా అని ప్రశ్నించారు. బడాభాయ్ ఆదేశంతో చోటా భాయ్ అమలు చేశారని ఆరోపించారు. లాభాపేక్షతోనే స్కిల్ యూనివర్సిటీకి అదానీ 100కోట్ల విరాళం ఇచ్చారన్నారు కేటీఆర్. లాభం లేకుండా ఏ వ్యాపారి డబ్బులు ఇవ్వరని రాహుల్ గాంధీయే చెప్పారన్నారు. తెలంగాణలో అదానీ ఒప్పందాలపై పునరాలోచిస్తామన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. అదానీకి ఇప్పటివరకు ఇంచు జాగా కూడా ఇవ్వలేదన్నారు. అంబానీ అయినా, అదానీ అయినా.. చట్టానికి లోబడి ఉన్న ఒప్పందాలే ముందుకు వెళ్తాయని స్పష్టం చేశారు. విరాళం అనేది ఎవరిచ్చినా తీసుకుంటామన్న మహేష్‌కుమార్ గౌడ్.. అవేం రేవంత్ రెడ్డి జేబులోకి వెళ్లవని చెప్పారు. న్యూయార్క్ కోర్టులో అదానీపై కేసుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య డైలాగ్ వార్ పీక్స్‌కు చేరింది. అయితే అదానీతో ఒప్పందాలపై తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనది

(మొదటిపేజీ తరువాయి...)

అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. భారతదేశం బానిసత్వ మూలాలను తొలగించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. రాజ్ పథ్ పేరు కర్తవ్యపథ్ మారిందన్నారు. దర్బార్ హాల్ పేరు.. గణతంత్ర మండప్ గా మార్చామన్నారు. ఇది బానిసత్వ ఆలోచనలను తొలగించే దిశగా జరుగుతున్న ప్రయత్నం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. ఇటీవల.. ఓ హైకోర్టులో మహిళా జడ్జి విగ్రహాన్ని ప్రారంభించారన్నారు. కానీ ఆ విగ్రహం కళ్లకు నల్లని గంతల కట్టలేదని, ఇది మనం సాధిస్తున్న మార్పుకు సంకేతం అన్నారు. మన ఆలోచనలు కూడా మారాలని తెలిపారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. ఐకమత్యం, సమరసతే మన సభ్యత.. మన భవిష్యత్తు అన్నారు. ఈ దిశగా మనమంతా కలిసి పనిచేద్దామన్నారు. లోక్ మంథన్ కార్యక్రమం అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరిగి ఢిల్లీకి ప్రయాణం అయ్యారు. నేటితో తెలంగాణాలో రాష్ట్రపతి రెండు రోజుల పర్యటన ముగిసింది.

## కేబినెట్ విస్తరణకు కౌంట్ డౌన్

(మొదటిపేజీ తరువాయి...)

నిజామాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి వంటి జిల్లాలకు ప్రస్తుతం కేబినెట్‌లో ప్రాతినిధ్యం లేకపోవడం, విస్తరణను మరింత కీలకంగా మారుస్తోంది. ఈ మంత్రివర్గ విస్తరణలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని, యువతకు అధిక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి ఒక బెర్త్ కచ్చితంగా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. విస్తరణలో తోడుగా కొన్ని శాఖల మార్పు కూడా ఉండే అవకాశం ఉంది. మొత్తం 6 మంత్రివర్గ స్థానాల కోసం 10 మంది ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారు. అదిలాబాద్ నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, గడ్డం వినోద్‌బీ నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుబీ మహబూబ్ నగర్ మక్తల్ నుండి వాకిటి శ్రీహరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ఎస్టీ కోటాలో బాలునాయక్, నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బలమైన ఆశావహులుగా ఉన్నారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో త్వరలోనే పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఆసరా పెన్షన్, రైతు భరోసా వంటి పథకాల అమలుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ పథకాలు ప్రజల్లో ప్రభుత్వం పై నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడతాయని భావిస్తోంది. ఇదిలా ఉంటే కొండపోచమ్మ సాగర్ సమీపంలోని హరీష్ రావు ఫాం హౌస్ పై విచారణను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ చర్యతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కనుంది. ఇవన్ని రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి . డిసెంబర్ సమావేశాలు, మంత్రివర్గ వి